# ధరలు పెంచితే సహించం!

## పెట్రో ధరల పెంపుపై ఆందోళన

పెట్రోలు, డీజిల్, గ్యాస్ ధరల పెంపు ప్రతిపాదనపై సర్వత్రా నిరసన వ్యక్తమవుతోంది. దీని వల్ల ప్రజలకు కష్టాలు తప్పవని పలువురు నేతలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ధరలు పెంపుతో సామాన్యుడిని ఇబ్బందులకు గురి చేస్తే సహించబోమని ప్రభుత్వాన్ని హెచ్చరిస్తున్నారు.



### భారం మధ్యతరగతి పైనే: ముద్దు కృష్ణమ

ధరల్ని పెంచాలని కేంద్ర ప్రభుత్వం ముందే నిర్ణయించిందని.. కానీ, ఆ సాకును మరొకరి మీదకు నెట్టేందుకు పారిఖ్ కమిటీని ముందుకు తెచ్చిందని తెదేపా విమర్శించింది. పార్టీ సీనియర్ నేత గాలి ముద్దుకృష్ణమనాయుడు గురువారం మీడియాతో మాట్లాడారు. ఇప్పటికే నిత్యావసర వస్తువుల ధరలు పెరిగి ప్రజలు విలవిలలాడుతున్నారని, ఇప్పుడు పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలు పెంచితే సామాన్యుల జీవితాలు మరింత కుదేలవుతాయని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. మంత్రులు వ్యాపారాలు నిర్వహించకూడదన్న ప్రధానమంత్రి సూచన మంచిదేనని, దాన్ని చట్టంగా చేసి అమలు చేయాలని సూచించారు.